విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, అక్టోబర్ 2024

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి : సీపీఐ, ఏపీ రైతు సంఘం

- క్వింటల్‌కు రూ.3 వేల గిట్టుబాటు ధర కల్పించాలి
- మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న కొనుగోలు చేయాలి
- కలెక్టర్ కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, క్వింటాల్‌కు రూ.3 వేల గిట్టుబాటు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్నను రైతుల నుండి కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు వందలాది మంది రైతులతో ప్రదర్శనతో వచ్చి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, నాగరాముడు, భాస్కర్, మోటారాముడు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వై.భార్గవ్, హరినాథ్, జి.రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు నరసింహులు, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాటట్లాడుతూ మొక్కజొన్న కు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని, అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్య దళారీలను అరికట్టి మార్కఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. వెలుగోడు మండలంలో మొక్క జొన్న పంటకు కాపలాగా ఉన్న యువ రైతు శివగంగాధర్ రావు కుటుంబానికి రూ.50 లక్షల మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. మొక్క జొన్న రైతులు రూ.20 వేల హెక్టార్లలో మొక్క జొన్న పంట వేయడం జరిగిందన్నారు. గత రెండు రోజులు నుండి జిల్లాలో మొక్క జొన్న పండించిన ప్రాం తాలను పరిశీలించి, రైతులతో చర్చించడంజరి గిందని, ఇటీవల కురి సిన అకాల వర్షాల వల్ల అధిక శాతం మొక్క జొన్న పంట చేతికి రాక రైతులు ఇబ్బం దులకు గురైనా రన్నారు. వాటితో పాటు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో మధ్య దళారులు రైతులను మోసిగించే పద్ధతిలో క్వింటాలు రూ.2300 కొంటున్నారని, వేసిన పంటకు తగిన గిట్టుబాటు ధరలేక పోవడంతో రైతులు అప్పుల పాల వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గని యాకు రైతుల బాధలు తెలిపేం దుకు ప్రజా వేదికలో విన్నవించగా జిల్లా అధికారులను పంపినామని చెప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. మార్క్ ఫెడ్ అధికారులు మధ్య దళారులను నమ్మకుండా రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు, మహిళా సంఘం నాయకు రాళ్లు లక్ష్మీదేవి, రజిత, ముర్తుజాబి, మున్ని, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్, రవి ఉదయ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రాధాన్యతగా తీసుకొని నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డీఆర్వో ఎ.పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌కు గైరాజరైన దివ్యాంగుల శాఖ ఏడీ, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఎక్సైజ్, గనులశాఖ అధికారి, స్కిల్ డెవలప్మెంట్, ఉప రవాణా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్ఓను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు 90 శాతం సమస్యలు రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యలే అధికంగా వస్తున్నాయని వీఆర్వో, ఆర్ఐ, డీటీలు డిజిటల్ కీ ద్వారా వెబ్ ల్యాండ్‌లో మారుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో డీ-పట్టాలు మంజూరు చేసిన వారి వివరాలను సేకరిస్తున్నామని, పేర్లు మార్చాడానికి మీరెవరని కలెక్టర్ ప్రశ్నిస్తూ టైటిల్ డిక్లేర్ అయితే ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. పొరంబోకు రస్తా స్థలాలపై డీ-పట్టా ఇచ్చిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 210 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

వరద బాధితులకు ప్రైవేట్ పాఠశాలల సాయం

విశాలాంధ-బనగానపల్లె: మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు సహాయంగా మంత్రి బీసీ కార్యాలయంలో రూ.1,17,500 విలువ చేసే చెక్కును రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మ సంస్థకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు కమల్ తేజ రెడ్డి, రవితేజ రెడ్డి, సికింద్రాబాద్ బాష, హరికృష్ణ రెడ్డి, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

రూ. 2.50 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని 20 గ్రామ పంచాయితీలకు సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.50 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామపంచాయితీల్లో ఈ నెల 11న అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఎంపీడీవోను కలిసిన టీడీపీ మండల కన్వీనర్

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: మండల ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన గోపికృష్ణను సోమవారం తుడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ మండల కన్వీనర్కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు తాటిపాడు వీరారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ఐటీడీపీ నాయకులు అహ్మద్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : గ్రామాలలో శాంతి పద్ధతులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రమేష్ బాబు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కొలిమిగుండ్ల, బెలూం గ్రామాల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాటు సారా విక్రేతల ఇండ్లలో తనిఖీలు చేశారు. మట్కా, నాటు సారా, డ్రగ్స్, పేకాట తదితర అసాంఘీక కార్యకాలపాలకు ప్రజలు దూరంగా ఉండా లన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలు పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ కవాతులో ఏఎస్ఐ నాయక్, కానిస్టేబుల్ వలి తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని చింతలచెరువు బైరవ గుండాల సమీపంలోని తెలుగు గంగ కాలువలో కడప జిల్లా మైదుకూరుకు చెందిన నరేష్ (34) ఈ నెల 6వన గల్లంతైన విషయం తెలిసిందే. ఎస్సై రమేష్రెడ్డి ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళతో తెలుగు గంగ కాలువ వెంట సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నవంగలి సమీపంలోని గేట్ల వద్ద మధ్యాహ్నం మృత దేహాన్ని గుర్తించి బయటకు తీశామని ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి నాగ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రేపు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఈ నెల 9న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామి రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు కేవలం రూ.5లకే నాణ్యమైన అల్పాహారం, భోజనం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, కౌన్సిల్ బృందం పాల్గొంటున్నట్లు కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు.

జరుగుతున్న పనులను పరిశీలించిన వైస్ చైర్మన్

విశాలాంధ్ర-నందికొట్కూరు: విజయదశమి పండుగకు సంబంధించి పట్టణంలోని ఆత్మకూరు రోడ్‌లో ఉన్న జమ్మి చెట్టు దగ్గర పనులను సోమవారం పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ వైస్-చైర్మన్ మొల్ల రబ్బానీ, 5వ వార్డ్ ఇంచార్జ్ సన అబ్దుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోఎంతో వైభవంగా జరిగే విజయదశమి పండుగకు జమ్మి చెట్టు దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్, వెంకటేష్, సోషల్ మీడియా ప్రతినిధి పసుల శ్రీనివాసులు నాయుడు తదితరు లు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగక్కుండా చూడాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలో కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా బట్టర్ ఫ్లై స్తంభాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు సూచించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారంతో ప్రమాదాలు జరగకుండా, వాహనాలు నడిపే డ్రైవర్లకు రోడ్డు కనిపించే విధంగా వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వీధి లైట్లు ఏర్పాటు చేశారు.

ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా అధికారి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌ను జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన ఎక్సైజ్ పాలసీ విధానంను వివరించారు. ఇండియాలోనే అత్యుత్తమ పాలసీ విధానం అని ఆయన అభివర్ణించారు. ఇండియాలోని ఏ రాష్ట్రం వారైనా, ఎన్నారైలు అయినా దుకాణాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ విధానం ద్వారా, ఆఫ్‌లైన్ విధానం సౌలభ్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రైతులకు శనగల విత్తనాలు పంపిణీ : మంత్రి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: స్థానిక టెక్కే మార్కెట్ యార్డునందు నియోజకవర్గం రైతులకు న్యాయశాఖ, ముస్లిం మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విత్తనాలు కావలసిన రైతులు సమీప రైతు సేవా కేంద్రంలో రైతులు పేరు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ మెంబెర్ తులసి రెడ్డి, నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి భూపాల్ రెడ్డి, చాపిరేవుల, రవి బాబు ఎంపీటీసీ, మిట్నాల, గోస్పాడు మండల కన్వీనర్ తులసి రెడ్డి వీర సింహ రెడ్డి, ఎం.కృష్ణా పురం బాలేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెలిగొండా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి, వై.వి మురళికృష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ వ్యవసాయ అధికారులు ప్రసాద రావు, స్వప్నికా, ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది నంద్యాల, గోస్పాడు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి చెక్కును అందజేసిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల బృందం

విశాలాంధ్ర - నంద్యాల: వరద బాధితుల సహాయార చెక్కును అందజేసిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల బృందం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు రూ.1.10 లక్షల చెక్కును అందజేశారు. నంద్యాల న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ ఎస్వీ వాసుదేవరెడ్డి, లెక్చరర్స్, కాలేజీ స్టాఫ్, స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఈ చెక్కును విజయవాడ వరద బాధితులకు అందజేశారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ పులి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండలంలోని గోరుమాను పల్లి ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పులి ప్రకాష్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. పులి ప్రకాశ్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకులు పులి తిమ్మారెడ్డి ఐదు రోజుల కిందట మృతి చెందారు. మంత్రి గ్రామానికి చేరుకుని తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించి అండగా ఉంటానని తెలిపారు. తిమ్మారెడ్డి మృతి బాధాకరమని, కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దన్నారు. మంత్రి వెంట టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ పక్కిరారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నరసింహులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న విక్కీ ఫౌండేషన్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలో సంత మార్కెట్ వద్ద యాచకునిగా జీవనం కొనసాగిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విక్కీ ఫౌండేషన్ అధినేత గోపిరెడ్డి అనాధ శవానికి విక్కీ ఫౌండేషన్ సభ్యులు కలిసి అంత్యక్రియలు పూర్తి చేశారు. మానవత్వం ఉన్న మహానుభావుడని నేటి యువత గోపిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆయన చేసే సమాజ సేవకు అభినందించారు.

స్కందమాతాగా దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు స్కంద మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే సంతానం, సంబంధిత దోషాలు, పిల్లలకు బాలరిష్ట దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఈవో కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డిలు పర్యవేక్షించారు.

స్కంద మాతా అలంకారంలో భ్రమరాంబ దేవి

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా ఐదోరోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు స్కంద మతాలంకారంలో శివపార్వతులు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి, మరొకమారు మంగళ హారతి ఇచ్చి, మేళ తలాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి అమ్మ వాళ్ళ ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు. కార్యనిర్వహణ అధికారి డి.పెద్దిరాజు దంపతులు, ఆలయ అర్చక వేద పండితులు, అధికారులు పాల్గొన్నారు.

స్వామివారికి విశేష పూజలు..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో త్యాగరాజ స్వామి సమేత కోదండరామ స్వామి ఆలయం నందు స్వామి వారికి సోమవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పురోహితులు ఆలూరి రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆలయం నందు ప్రతిష్ఠ అనంతరం మండల పూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు.

హోరా హోరిగా 42వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలు

విశాలాంధ్ర - నంద్యాల : గురు రాజ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 42వ జాతీయస్థాయి సాఫ్ట్ బల్ ఛాంపియన్షిప్‌లో రెండో రోజు హెరాహెరీగా జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడలుజరుగుతున్నాయి. బాలుర టీంలో కర్ణాటక, గుజరాత్, తలపడటంతో కర్ణాటక విజయం సాధించింది. ఒరిస్సా, హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన పోటీలలో హిమాచలప్రదేశ్ 4-3 తేడాతో విజయం సాధించింది.బాలికల పోటీల్లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పై ఢిల్లీ విజయం సాధించింది. బీహార్‌పై, మధ్యప్రదేశ్, బెంగాల్‌పై 4-3 తేడాతో విజయం సాధించగా బాలికల విభాగంలో ప్రీ క్వాటర్స్ ఫైనల్‌కు తెలంగాణ, చండీగర్, హర్యానా, ఢిల్లీ, మధ్యప్రదేశ్, హిమాచల ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, చతిస్గడ్, రాజస్థాన్, పంజాబ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ జట్లు చేరాయి. బాలుర విభాగంలో రాజస్థాన్, బీహార్, తెలంగాణ, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఉత్తరకాండ, కేరళ, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్ర, చండీగర్, చతిస్గడ్, కరా?టక జట్లు ఫైనల్ చేరుకున్నట్లు రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. క్రీడాకారుల పరిచయ వేదిక కార్యక్రమానికి రామకృష్ణ విద్యా సంస్థ అధినేత రామకృష్ణా రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, డాక్టర్ రామకృష్ణ జాతీయ స్థాయి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలన్నారు.

పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల: గత నెల ఆగష్టు 30, 31 తేదీల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలకు నష్టపరిహారం అందించామని సాంకేతిక కారణాలవల్ల పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్‌లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా నష్టపరిహారం అందని పదిమంది బాధితులకు లక్ష రూపాయల నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాల దెబ్బతిన్న పంటలు, గ ృహాలు, పశుసంపద బాధితుల పరిహారానికి సంబంధించి బ్యాంక్ ఖాతాలో ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో నిధులు జమ కాని 10 మంది బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందని బాధితుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని సంబంధిత మొత్తాలను కలెక్టర్ల అకౌంట్ లలోకి జమ చేసి నష్టపరిహారం అందని బాధితులకు అందజేయాలని ఆదేశించిందన్నారు. ఈ మేరకు అధిక వర్షాలకు దెబ్బతిన్న 331 గ ృహ బాధితులకు గాను 321 మంది ఖాతాల్లో నిధులు జమయ్యాయని, మిగిలిన 10 మంది బాధితులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున లక్ష రూపాయలు నగదు మొత్తాలను పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, డిఆర్ఓ ఎ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తోంది : మంత్రి

విశాలాంధ - బనగానపల్లె : రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు రైతులకు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. పట్టణం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు ఎన్ సుధాకర్, బనగానపల్లె మండలం వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డిలు సెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరై శెనగ విత్తనాల పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంజామల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, కోవెలకుంట్ల మండలం వ్యవసాయ అధికారి నిరంజన్ వ్యవసాయ సిబ్బంది, రైతులు తిరుమలయ్య, జోలపురం శ్రీరాముల శ్రీనివాసులు, క్రైవ, అప్పలాపురం, ఇల్లూరు కొత్తపేట, నందవరం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - వెలుగోడు: తపాలా శాఖ వారి పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలంతా అభివృద్ధి చెందాలని నంది కొట్కూర్ పోస్టల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపారు. జాతీయ తపాలా వారోత్సవాలను పురస్కరించుకొని నందికొట్కూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు ఎస్వో కింద బోయరేవుల గ్రామాన్ని 5 స్టార్ విలేజ్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తపాలా సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నందికొట్కూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్ర మాట్లాడుతూ బోయరెవుల గ్రామం లోని ప్రతి కుటుంబానికి పోస్టాఫీసు ఖాతా, ఇన్సూరెన్స్ పథకాలు, ఆడపిల్లలకి సుకన్య సమ ృద్ధి ఖాతాలు తెరవడం జరుగుతుందన్నారు. వెలుగోడు సబ్ పోస్ట్ మాస్టర్ ఇంద్రకార్తిక్, మెయిల్ ఓవర్సీర్ సుధాకర్, బోయ రేవుల బిపిఎం సుధాకర్, ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోను తొమ్మిదో తరగతి చదువుతున్న ఫరీద్ భాష అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు కోటయ్య తెలిపారు. సోమవారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థి ఈ నెల ఒకటో తేదీన నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీ నందు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థిని పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, హెచ్ఎం కోటయ్య, పీడీ దాదాపీర్,పిఈటి భారతిలు అభినందించారు.

యాగంటి ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె: యాగంటి ఉమామహేశ్వర స్వామికి సోమవారం సందర్భంగా పల్లకి సేవ ఆలయ ఈవో ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. సర్పంచ్ బెదుదుల మహేశ్వర్ రెడ్డి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్: మండల పరిధిలోని నాగులూటి చెంచుగూడెంలో సోమవారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చెంచు గిరిజనులకు కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన టార్పాలిన్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెంచులకు టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నాగూర్ ఖాన్, టీడీపీ సీనియర్ నాయకులు వంగల శివరామి రెడ్డి, కొండలరావు, రవి నాయక్, గ్రానైట్ డిపో రసూల్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: శ్రీ పద్మావతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఏడో తరగతి చదువుతున్న హారిక అనే విద్యార్థిని బాలికల సౌత్ జోన్ ఇండియా లీగ్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల మేనేజ్మెంట్ డైరెక్టర్ పి.ఆశా తెలిపారు. ఈ నెల 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు జరగబోయే జాతీయస్థాయి కోకో పోటీలలో విద్యార్థిని పాల్గొంటున్నారని తెలిపారు. ఒంగోలు జరిగిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: రబీ సీజన్ కు రైతులకు ఎరువులను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఏవో సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాయలూరు, అల్లూరు, ఉయ్యాలవాడ, సుద్ద మల్ల, ఆర్.జంబులదిన్నె రైతు సేవా కేంద్రాల్లో 50 మెట్రిక్ టన్నుల డీఏపీ ఎరువులు నిల్వ చేశామన్నారు. మరో రెండ్రోజుల్లో 60 మెట్రిక్ టన్నుల డీఏపీ, యూరియా రానున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తమ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆళ్లగడ్డ మండల టీడీపీ కన్వీ నర్ శీలం హరికుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమిని జీర్ణించుకోలేక ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి తమ ఎమ్మెల్యే అఖిల ప్రియపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమ ర్శించారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించింద న్నారు. గ్రామ సర్పంచులకు కనీసం బ్లీచింగ్ పౌడర్‌ను కొనేందుకు నిధులు లేని పరిస్థితి నెలకొని ఉండేదని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ 15వ ఫైనాన్స్ నిధులను అన్ని గ్రామాలకు విడుదల చేయించడం జరిగిందన్నారు. కేవలం వందరోజుల పాలనలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రశివ్వంచారు. ఆళ్ల గడ్డలో ఇసుక తరలింపుపై విచారణ జరిపిస్తే నిజాలు తెలుస్తాయన్నారు. అహోబిలంలో వంద ఎకరాలు తమ ఎమ్మెల్యే ఆక్రమిం చారని అంటున్నారని, అక్కడ 19 ఎకరాలు అహోబిలం దేవస్థానం భూమి తప్ప ఆక్ర ˘మించేందుకు ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాము ఖండిస్తున్నామ న్నారు. చేతనైతే ఈ విషయాన్ని నిరూపించాలని సవాల్ చేశారు. తమ ఎమ్మెల్యే అఖిలప్రియపై నిరాధార ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. మాజీ జెడ్పీటీసీ చాంద్ బాష, టీడీపీ నాయకులు సింగం భరత్ రెడ్డి, కమతం రాజ శేఖర్ రెడ్డి, పడకండ్ల బద్రి సుధాకర్ రెడ్డి, నన్నే బాయ్ గారి జిలాన్ బాష, కోట మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 8, అక్టోబరు 2024

ప్రజల సమస్యలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోండి....

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర, కర్నూలు బ్యూరో : ప్రజలు తమ సమస్యలను మళ్లీ, మళ్లీ రీఓపెన్ చేయకుండా నాణ్యమైన పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ రంజిత్‌బాష అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పిర్యాదుల స్వీకరణ అనంతరం ఆయన అధికారులో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై ఇచ్చిన వినతులను అధికారులు పరిశీలించి వాటికి పరిష్కారం కొనుగొనాలన్నారు. సమస్యలను తిరిగి ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. పరిష్కార వేదికకు వచ్చే పిర్యాదులను సీఎంఓ కార్యాలయం నుండి పర్యవేక్ష చేస్తున్నారన్నారు.ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి గడువులోపు పరిష్కారం చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో కర్నూలు అర్బన్, ఆదోని రూరల్, దేవనకొండ, గోనెగండ్ల, కల్లూరు మండల న ఉండి ఎక్కువగా పిర్యాదులు వస్తున్నాయన్నారు. పరిష్కారంకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీఆర్ఓ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కంకణధారణతో బన్నీ ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలోని నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవం సోమవారం మూడు గ్రామాల పెద్దల ఆధ్వర్యంలో కంకణ ధారణ కార్యక్ర మంతో ఉత్సవాలు ప్రారంభమైంది. పురోహితులు రవిశాస్త్రి, ప్రధాన అర్చకులు గిరి మల్లయ్య స్వాముల స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులను, స్వామివారి పల్లకిని భక్తులు నేరనికి గ్రామం నుండి పురవీధుల్లో బీరప్ప డోలుతో ఊరేగించారు. గణపతి పూజ చేసి స్వామివారికి కంకణ దారం కట్టి నిశ్చితార్థం, ధ్వజారోహణ, కార్యక్రమాన్ని నిర్వహించారు సిఐ శ్రీనివాసు నాయక్, శ్రీ బాల నరసింహులు పోలీస్ బందోబస్తు నిర్వ హించారు. భక్తులతో స్వామి వారి ఆలయం కిటకిటలాడింది. 12వ తేదీన మాల, మల్లేశ్వర స్వామికి కళ్యాణో త్సవం బన్నీ కార్యక్రమం జరుగుతుంది.

బన్నీ ఉత్సవానికి కట్టెలు తేవద్దు

విశాలాంధ్ర, హొళగుంద: దేవరగట్టు బన్నీ ఉత్సవంలో భక్తులు కట్టెలు, రింగ్ కట్టెలు, తీసుకురావద్దని పండుగను ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని డీఎస్పీ బి.వెంకటరామయ్య విజ్ఞప్తి చేశారు. సులువాయిలో సోమవారం సర్పంచ్ మౌలాలి అధ్యక్షతన దేవరగట్టు బన్నీ ఉత్సవ పోలీస్ అవగాహన సదస్సు జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ బన్నీ ఉత్సవంలో ఎలాంటి రక్తపాతం జరుపుకోకుండా భక్తిశ్రద్ధలతో, దీక్షతో, నియమ నిష్ఠలతో జరుపుకోవా లని, దీవిటీలను ప్రజలపై ఎగరవేసి గాయాలపాలు చేయొద్దని ఇలా చేస్తే పోలీస్ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర–ఆదోని : పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. గడువులోపు సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకొని బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్‌డీపీఓ నూర్జహాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, హౌసింగ్ ఈఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బన్నీ ఉత్సవంలో హింసను నివారించాలి ...

విశాలాంధ్ర ఆస్పరి : దేవర గట్టులో దసరా పండుగ రోజు ఆచారం, సాంప్రదాయం ముసుగులో జరుగుతున్న బన్నీ ఉత్సవంలో హింసను నివారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాల మల్లేశ్వర స్వామి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుపోయే సమలయంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుని మనుషులు చనిపోవడం అనేక మందికి తలలు పగిలి క్షతగాత్రులు అవుతున్నా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఈ ప్రాంతం పూర్తిగా వెనకబాటుతనానికి గురి కావడం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండడం ప్రధాన కారణమన్నారు. గతేడాది ఆలయ కమిటీ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా చెట్టు విరిగి ఇద్దరు, బన్నీ ఉత్సవంలో ఒకరు చనిపోయారని, కర్రల సమరంలో అనేక మందికి తలలు పగిలాయన్నారు.ముందస్తు జాగ్రత్తలు తీసుకొని హింసను పూర్తిగా నివారించాలనికోరారు. సిపిఐ మండల కార్య దర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఐటి యుసి మండల అధ్యక్షులు శేఖర్, రైతు సంఘం మండల కార్యదర్శి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఏవోకు అర్జీ ఇస్తున్న ఎల్లేష్

విశాలాంధ్ర, నందవరం : నాగలదిన్నె గ్రామంలోని వందమందికి చేనేత గుర్తింపు కార్డు ఇవ్వాలని చేనేత సంఘం మండల అధ్యక్షులు ఎల్లేష్ కోరారు. సోమవారం అయినా ఏవో క ృష?మూర్తికి వినతిపత్రం అందించి, మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, అందుకు చేనేత గుర్తింపులు కావాల్సిన అవసరం ఉందన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని చేనేత జిల్లా అధికారులకు దరఖాస్తు చేసుకుంటే స్థానిక ఎంపీడీవోనే గుర్తింపు కార్డులు మంజూరు చేస్తారని తెలపడం జరిగిందన్నారు. ఎంపీడీవో గ్రామంలో పర్యటించి అర్హులైన ప్రతి ఒక్క చేనేతకు గుర్తించి వారికి వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లన్న, క ృష?, అదేన్న పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలల స్వీపర్ల జీతాలు చెల్లించాలి..

విశాలాంధ్ర–ఆదోని : మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు రెండు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట స్వీపర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో స్వీపర్లుగా పని చేస్తున్న 34 మంది కార్మికుల వేతనాలు అధికారులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వేతనాలపై అధికారులు ఇస్తున్న సమాధానం కార్మికులకు భయభ్రాంతులకు గురిచేసే విధంగా వున్నాయని, ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వకపోతే దసరా పండుగను, వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. వచ్చే అరకొర జీతాలను కూడా ఇవ్వకపోవడంపై మున్సిపల్ కషనర్‌తో ఏఐటీయుసీ నాయకులు వాగ్వాదానికి దిగారు. స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు కల్లుబావి రాజు, ఆయాలు పాల్గొన్నారు.

విధుల్లోకి నూతన ఆర్ఐలు

విశాలాంధ్ర–కర్నూలు సిటీ : గత శుక్రవారం నగరపాలక నూతన ఆర్ఐలుగా నియమితులైన ఎస్.శేషాద్రి, ఎం.రాజు, ఎస్.తిప్పన్న, పి.భార్గవ, ఎం.నాగరాజు విధుల్లో చేరారు. సోమవారం అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణను కలిసి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చిన నూతన ఆర్ఐలు, అనంతరం మేనేజర్ ఎన్.చిన్న రాముడును కలిశారు. చిన్న వయసులోనే తొలిసారి కీలక బాధ్యతలు దక్కడం శుభ పరిణామమని, సంస్థకు మంచి పేరు వచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

కాంట్రాక్టు ఎంప్లాయిస్‌ను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : కాంట్రాక్టు ఎంప్లాయీస్‌ను రెగ్యులర్ చేయాలని, వారికి సంబంధించిన అరియార్స్ పూర్తిచేయాలని, మీటర్ రీడర్‌కు సంబంధించి ఎస్క్రో అకౌంట్‌లు అమలు చేసి కనీసవేతనం అమలు చేయాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరి బ్రహ్మానందరెడ్డి, కడప రీజినల్ చైర్మెన్ లక్ష్మినారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు మున ెప్పలు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ కార్యాలయంలో సురేష్‌బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీటర్ రీడర్స్‌కు మూడు నెలల వేతనాలు ఇవ్వా లన్నారు. న్యాయమైన సమస్యలు పరష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నూతన కమిటి ఎన్నిక..... జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎన్ మునెప్ప, ప్రెసిడెంట్‌గా నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శిగా సురేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాస్కర్, జాయింట్ సెక్రెటరీ రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాజు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేకర్, హెసేని, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

13వ చిల్డ్రన్ క్యాంప్ 2024 ప్రారంభం

విశాలాంధ్ర–కర్నూలు సిటీ : కోల్స్ కళాశాల మైదానంలో సోమవారం చైల్డ్ ఇవాంజలిజం ఫెలోషిప్ ఆఫ్ ఇండియా కర్నూలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 13వ చిల్డ్రన్ క్యాంప్‌ను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గాలిలోకి బెలూన్స్ వదిలి ప్రారంభించారు.కార్యక్రమంలో సీఇఎఫ్ నేషనల్ డైరెక్టర్ జయస్ వర్షిన్, కోల్స్ చర్చ్ అధ్యక్షులు ఏడీఏ లింకన్, కళాశాల ప్రిన్సిపల్ జస్సీ సింయోస్, క్యాంప్ డైరెక్టర్ రెవ. ప్రభుదాస్, కమిటి చైర్మన్ అనిల్ నాథ్, వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, సునిల్ బెంజమిన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్య దశ నుండే భక్తి భావాలను బాలబాలికలకు నేర్పించాలని, అప్పుడే భావి జీవితంలో సన్మార్గంలో పయనించి ఉత్తమ పౌరులుగా ఎదుగుతా రని తెలిపారు. క్యాంప్ నిర్వహణ కమిటీ సభ్యులు స్టెల్లా కిరణ్ పాల్ మాట్లా డుతూ 3 రోజులు క్యాంప్‌ను నిర్వహిస్తామని ఇందులో బైబిల్ బోధనలు, భక్తి గీతాలు, పప్పెట్ షో, క్విజ్, చిరు నాటికల ప్రదర్శన ఉంటుందన్నారు.

కానిస్టేబుల్‌ను కరచిన కుక్క

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద పోలీస్‌స్టేషన్ కాని స్టేబుల్ రామాంజనేయ రెడ్డిను సోమవారం నేరనికి తండాలో కుక్క కరిచింది. దేవరగట్టు బన్నీ ఉత్సవం సందర్భంగా నేరనికి తండా కొండల్లో సారాబట్టీల ధ్వంసం కోసం ఎస్సై బాల నరసింహులు, పోలీసులు, పోలీస్ దాడులు నిర్వహించి తిరిగి నేరనికి తండాలోకి వచ్చారు. కానిస్టేబుల్ మూత విసర్జన కోసం వెళ్లగ వెనక వైపు నుంచి వచ్చిన కుక్క కాలిని గట్టిగా కరిచింది. కానిస్టేబుల్ ఆలూరు ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స పొందారు. కుక్కల బెడద నివారించాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు

వర్షానికి కూలిన ఇల్లు

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలోని చిన్నహ్యాటలో ఆదివారం కురిసిన వర్షానికి చాకలి అంబరీష్ ఇల్లు కూలిపోయింది. అంబరీస్ వ్యవసాయ కూలి పనులు చేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాడు. భారీ వర్షం ధాటికి ఇంటిపై కప్పు కూలిపోయింది. దీంట్లో వర్షం కురిస్తే ఇంటిలో నీళ్ల వస్తున్నాయని గాలి విపరీతంగా వీచడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు. రెవెన్యూ అధి కారులు ఇంటి మరమ్మత్తు కోసం ఆర్థిక సహాయం చేయాలని అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కూలిన ఇంటిని వెంటనే పరిశీలించి నివేదిక ఇవ్వాలని వీఆర్వో ప్రహ్లాదను తాసీల్దార్ ప్రసాద్ ఆదేశించారు

కల్లుగీత కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర–పత్తికొండ: రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల కేటాయింపు ల్లో కల్లుగీత కార్మికులకు న్యాయం చేయాలని చేతి వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న డిమాండ్ చేశారు. సోమవారం చేతి వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి ప్రైవేట్ దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలను కేటాయించాలని తీర్మానించారని, ప్రక్రియలో గౌడ కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వడంతో కల్లుగీత కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న, నాయకులు శ్రీనివాసులు, సిద్ధ లింగప్ప పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవను అమలు చేయాలి

విశాలాంధ్ర–పత్తికొండ: అన్నదాత సుఖీభవ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్య క్షులు పెద్ద ఈరన్న, గౌరవ అధ్యక్షులు కారన్నలు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ రమేష్‌కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం పేరుతో రైతుల ఖాతాలోకి ఏడాదికి రూ.20 వేల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని, నాలుగు నెలలు కావస్తున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆగస్టులో భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరి హారం తక్షణమే ఇవ్వాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, పందికోన సిపిఐ శాఖ కార్యదర్శి జొహరాపురం కాశి, నాయకులు సిద్ధ లింగప్ప పాల్గొన్నారు.

రెండు నెలల జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర. కర్నూలు...ఏపీ సమగ్ర శిక్ష ఉద్యోగుల పెండింగ్ వేతనాలు ఆగస్టు సెప్టెంబర్ నెల వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం జిల్లా జేఏసీ కమిటీ కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందచేశారు. బడ్జెట్ వచ్చిన వెంటనే మీకు జీతాలు చెల్లించాలని అధికారులను సూచిస్తాను అని తెలియజేసి హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో–చైర్మన్ మహమ్మద్ రఫి, జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షులు జే.నాగేశ్వరరావు,, జిల్లా జేఏసీ అధ్యక్షులు రాజు, జేఏసీ జిల్లా నాయకులు, మధు మోహన్, సుబ్బరాయుడు, రవి, సుభాన్, శంషుద్దీన్, రవీంద్ర నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర, ఓర్వకల్లు : ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామానికి చెందిన వివాహిత కాశపోగు మద్దిలేటమ్మ(23) భర్త లింగన్న సుమారు ఇదేళ్ల కిందట వివాహమైంది, ఆమెకు ఇద్దరు కూతుర్లు. చిన్న కూతురు పుట్టినప్పటి నుండి మద్దిలేటమ్మకు మానసిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి సరిగా లేకుండా ఉంటే ఆమెను కర్నూలులో డాక్టర్లకు చూపించినను ఆమె పరిస్థితి సరిగా లేనందున ఆమె జీవితంపై విరక్తి చెంది 3వ తేదీ ఉదయం 9.30 ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది భర్త, బంధువులు కలిసి ఆమెను కర్నూలు గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం ఉదయం చనిపోయింది. తల్లి మాధవ కృష్ణ వేణమ్మ ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

స్వల్పంగా తగ్గిన ఉల్లిగడ్డల ధర

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి ఉల్లి ధర స్వల్పంగా తగ్గింది మార్కెటుకు 239 మంది రైతులు 6119 క్వింటాళ్ల ఉల్లిగడ్డలు తెచ్చారు. క్వింటా గరిష్ట ధర రూ.4047 పలికింది వేరుశనగలు గరిష్ట ధర 7029 పూల విత్తనాలు గరిష్ట ధర రూ.6009 ఆముదాలు గరిష్టం రూ.5876 మొక్కజొన్నలు గరిష్ట ధర రూ.2322 కందులు గరిష్ట ధర 26 39 ఎండు మిరపకాయలు గరిష్టతర 9111 కుర్రాళ్ళు గరిష్ట జర 30 09 మినుములు గరిష్టం రూ.8179 సోయాబీన్స్ గరిష్ట ధర 36 29 సజ్జలు గరిష్ట ధర రూ.2071 వ్యాపారులు కొనుగోలు చేశారు.

పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర తుగ్గలి: జొన్నగిరి, పగిడిరాయి గ్రామ పంచాయతీల కార్యదర్శులుగా సోమవారం నారాయణస్వామి, రాజు నాయక్‌లు బాధ్యతలు స్వీకరించారు. చిప్పగిరి మండలంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామిను జొన్నగిరికి, తుగ్గలిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్‌ను మండల పరిధిలోని పగిడిరాయికి బదిలీ చేయగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అన్ని పథకాలు సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరుతెస్తామని చెప్పారు.

కర్నూల్ సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ జిలాని భాష

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ : కర్నూలు నగర కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా షేక్ జిలాని భాష సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కర్నూలు డిసిసి అధ్యక్షులు పి.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ రికార్డులలో సంతకాలు చేసిన జిలాని భాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రతి వార్డులోబలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక వార్డులలో గెలిపిస్తానని జిలాని భాష హామీ ఇచ్చారు. అనంతరం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జాన్ విల్సన్‌కి వీడ్కోలు సన్మానం, నూతన అధ్యక్షులు జిలాని భాషకి స్వాగత సన్మానం చేశారు.

యతి నర్సింగానందపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర–ఆదోని క్రైం : మహమ్మద్ ప్రవక్తపై (అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగానందపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని మత పెద్దలు అల్తాఫ్ హుసేన్, తాహెర్‌ఖాద్రి, జునేద్‌హాఫ్మీ, సాదీరవూఫ్, ఉమ్మీసలీం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆదోని షాహీ జామీయా మసీదు నుండి వేలాది మంది ముస్లీం యువకులు, పెద్దలు ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్, కోట్ల సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుని కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ముస్లీం పెద్దలు మాట్లాడుతూ దేశంలో ముస్లీంపై జరుగుతున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖండించి, మైనార్టీల రక్షణ చేపట్టాలన్నారు.

జయరాజ్ స్టీల్ ప్లాంట్ ఓపెన్ బ్లాస్టింగ్ వల్ల ప్రజలకు ఇబ్బందులు

సీపీఐ, ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : ఓర్వకల్లు మండలం గుట్టపాడ గ్రామంలో జయరాజ్ స్టీల్‌ప్లాంట్ వాళ్ళు చేస్తున్న ఓపెన్ బ్లాస్టింగ్ వలన గ్రామంలో ఇళ్ళు బీటలు పడి గోడలు పగుళ్ళు వస్తున్నాయని, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని వెంటనే గ్రామస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఏపీ రైతుసంఘం రాష్ట్రకార్యదర్శి కె జగన్నాధం, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయరాజ్‌స్టీల్ ప్లాంట్‌కు రైతులు భూములు ఇచ్చా రని వాటికి ఇంతవరకు పరిహారం అందజేయ లేదన్నారు. భూ యజమానులు కంపెనీకి భూములు ఇచ్చి కంపెనీలో కూలీలుగా పని చేయడం దురదృష్టకరం అన్నారు. బ్లాస్టింగ్ వలన రైతులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని రైతులను కాపాడాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి ఫలితం లేదన్నారు. వెంటనే కంపెనీ బ్లాస్టింగ్ నిలిపివేసి గ్రామస్తులను ఆదుకోవాలన్నారు. సీపీఐ ఓర్వకల్లు మండలకార్యదర్శి రమేష్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, రైతుసంఘం నాయకులు డి.శ్రీనివాసరావు, సీపీఐ కర్నూలు రూరల్ కార్యదర్శి సురేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శనగ సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ

విశాలాంధ్ర –గోనెగండ్ల:–రైతులకు శనగ సబ్సిడీ విత్తనాలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో రైతు సేవా కేంద్రాలలో శనగ సబ్సిడీ విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి, ఏడీఏ ముహమ్మద్ ఖాద్రీలు హాజరయ్యారు.ఈ సందరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు.రబీ సీజన్లలో శనగపప్పు విత్తనాలు వెసుకుంటే పంట బాగా పడుతుంది. ఈ పంట మూడు తరులు నీళ్ల కట్టుతే పంట పుష్కలంగా వస్తుంది.అందులో ఈ పంట చలికే కాసిపోతుంది.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వేముగోడు,బైలుప్పల, గ్రామ రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శనగ విత్తనాలు సబ్సిడీ క్రింద పంపిణీ చేశారు.శనగ విత్తనాలు సబ్సిడీ క్రింద క్వింటం రూ.7050 ప్రకారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఓ హేమలత, సచివాలయం ఉద్యోగులు షఫీ, మహేంద్ర, టీడీపీ నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ కార్యక్రమం :

స్థానిక భాషా ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి నిర్వహించారు.మండలంలో ఉండే సమస్యలను అర్జీ రూపంలో ప్రజలు వ్రాసిఇచ్చారు. ఈ అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి- సీపీఐ

విశాలాంధ్ర, నందవరం ..ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో రెవెన్యూ, పోలీస్ శాఖ పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ అన్నారు. సోమవారం బస్టాండ్ దగ్గర అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగలదిన్నె గ్రామం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికార పార్టీ నాయకులు అండదండలతో రెవెన్యూ, పోలీస్ శాఖల సహకారంతో రోజుకు ట్రాక్టర్ల ద్వారా 100 ట్రిప్పుల అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇసుక ఫ్రీ అని చెప్పడం జరిగిందని, నేడు ఒక్కో ట్రిప్పు ఇసుక రూ. 5 వేల నుండి రూ. 7వేలు పెట్టి కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే గుడి కంబాలి నుండి ఇసుకను తెప్పించుకోవడం లబ్ధిదారులకు ఆర్థికంగానూ, దూరంగానే ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పండింది. గత వైకాపా ప్రాంతంలో కూడా ఇసుక అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడడంతో ఆ ప్రభుత్వానికి ఓటమి తప్పలేదని, నేడు ఈ కూటమీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉచిత ఫ్రీ పాలసీని మరింత సులభతరం చేయాలని, అక్రమ ఇసుక రవాణాను కూడా అరికట్టాలని జిల్లా ఉన్నతాధికారు లను కోరారు. లేకపోతే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతన్న, సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, హమాలీ సంఘం నాయకులు మునిస్వామి, లింగన్న, దేవరాజు, తిమ్మప్ప, రామలింగాడు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వైసీపీ కార్యకర్త మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి

విశాలాంధ్ర, ఓర్వకల్లు : ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో వైసీపీ కార్యకర్త కురువ జయరాముడు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు విషయం తెలుసుకున్న వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్కడికి చేరుకొని ఆ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం కింద రూ.5000 అందించారు. అలాగే కుటుంబానికి అండగా ఉంటాను అని వారికి భరోసా ఇచ్చారు.

జయరాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఐ

విశాలాంధ్ర, ఓర్వకల్లు ..సోమవారం ఉదయం నన్నూరు గ్రామం బంగ్లా ఏరియాలో నివాసం ఉంటున్న కురువ జయరాముడు తన ఇంటి వద్ద మంచినీళ్ల మోటర్ వేయడం కోసం స్విచ్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై చనిపోవడం జరిగింది అతని భార్య గత కొంతకాలం క్రితం చనిపోయింది ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. సిపిఐ మండల కార్యదర్శి రమేష్ రైతు సంగాం నాయకులు సుధాకర్ మాట్లాడుతూ కరెంటు షాక్‌కు గురై చనిపోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు అతనికి ఎటువంటి ఆస్తులు భూములు లేవని నిత్యం కూలీ పనులు చేస్తూ జీవనం చేసేవారని, ఇప్పుడు ఆ కుటుంబం ఇతరుల మీద ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సర్వసభ సమావేశం వాయిదా

విశాలాంధ్ర–కర్నూలు సిటీ : ఈ నెల 8న జరగాల్సిన నగరపాలక సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు మేయర్ బి.వై. రామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరల సమావేశం నిర్వహణ తేదీని త్వరలో ఖరారు చేస్తామన్నారు.

టిడిపి నాయకుడి మృతికి నివాళులు

విశాలాంధ్ర, కోడుమూరు : సి.బెళగల్ మండలం ముడుమాల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు రాధాకృష్ణారెడ్డి ఆదివారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సోమవారం నివాళులర్పించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 8, అక్టోబరు 2024

ఎస్పీ దృష్టికి 132 వినతులు... పరిష్కరిస్తామని హామీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైమ్ : కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 132 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన షేక్ సాదిక్, షేక్ తస్లీమా, గుంటూరుకు చెందిన రవిలు కలిసి మాకు బ్యాంక్ ఆఫ్ బరోడా లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఫేక్ లెటర్స్ ఇచ్చి 5 మంది నుండి రూ. 30 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు, బంగారు పేటకు చెందిన దివ్యాంగుడైన మురళీ మోహన్ ఫిర్యాదు చేశారు. పెద్దల నుండి వంశపార్యం పరంగా వచ్చిన 3 ఎకరాల పొలాన్ని మా వదిన సరోజ , రిటైర్డ్ ఉద్యోగి రత్నస్వామి 3 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి అన్యాయం చేశారని నాకు పొలాన్ని, స్థలాన్ని ఇప్పించే విధంగా న్యాయం చేయాలని గార్గేయపురం కు చెందిన దివ్యాంగుడైన దేవదానం ఫిర్యాదు చేశారు. జూలై 31 న లొద్ది పల్లె హై స్కూల్ లో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తూ రిటైర్ అయ్యాను. గవర్నమెంట్ ఆర్డర్ కాపీ వచ్చింది. స్కూల్లో పని చేస్తున్న హెడ్ మాస్టర్ ఎమ్. విజయభాస్కర్ పెన్షన్ పత్రాల పై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కర్నూలు కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వెంకట రమణ రాజు ఫిర్యాదు చేశారు. ప్రవేట్ గా చిట్ ఫండ్ పేరుతో చీటీలు వేసి 50 మంది బాధితుల నుండి కర్నూలు బాలాజీ నగర్ కు చెందిన తెలుగు నాగరాజు కుమారుడు దుర్గ ప్రసాద్ రూ. 10 కోట్ల మేర డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని కర్నూలు కు చెందిన బాధితులు సురేష్, అశోక్ , సునీల్ మరియు 12 మంది ఫిర్యాదు చేశారు. మొబైల్ చూస్తుంటే ఇన్ స్టా గ్రాం లో ఆఫర్ వచ్చింది , తక్కువ రేటు కే డ్రస్సులు, వస్తువులు వస్తాయని చెప్పారు. నా బ్యాంకు ఎస్ బి ఐ క్రెడిట్ కార్డుతో అప్లై చేస్తూ ఉంటనే ఒక నిమిషంలోనే సైబర్ నేరగాళ్ళు నా బ్యాంకు ఖాతా నుండి రూ. 18,800 పోయా యని న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ డేవిడ్ ఫిర్యాదు చేశారు.

దసరా పండగ సెలవులలో ఊళ్ళకు వెళుతున్నారా..?

-ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను ఉపయోగిద్దాం

- దొంగతనాలను అరికడదాం

-తస్మాత్ జాగ్రత్త.. ఎస్పీ జి. బిందు మాధవ్

విశాలాంధ్ర - కర్నూలు క్రైమ్ : దసరా పండుగ కు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సోమవారం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు " లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" సేవలు సద్వినియోగం చేసుకుని నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా ఎంచుకుని రాత్రి , పగలు కన్నపు నేరాలకు పాల్పడుతున్న దొంగ లను నివారించడానికి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ను అందు బాటు లోకి తీసుకువస్తున్నామన్నారు. దొంగతనాలకు పాల్పడితే ఈ యాప్ తో పసిగడతారనే భయాన్ని దొంగల్లో కలిగించడానికి ఈ యాప్ ను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ సేవలుఅందుబాటులో ఉంటాయన్నారు.

ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు, బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ల్డబ్బు మరియు విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదన్నారు. ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు. రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి, తాళం వేసిన ఇండ్ల వద్ద అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు.

యాప్‌ను ఈ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలి...

గూగుల్ ప్లే స్టోర్‌లో వెళ్ళి %టాఎమీా~ఠా,ూరా×జఙు% యాప్ అని టైప్ చేసి ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోని, రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

ఆండ్రాయిడ్ మొబైల్ కలిగిన వారు ముందుగా గూగుల్ ప్లేస్టోర్లోకి వెళ్లి, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అనే యాప్ ను డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చేసుకోవాలి.యాప్ ను ఓపెన్ చేయగానే రిజిస్టర్, రిక్వెస్ట్ పోలీస్ వాచ్ అనే రెండు ఆప్షన్లు కనిపిస్తాయి. ముందుగా రిజిస్టర్ ఎంచుకోవాలి. అక్కడ పేరుతో పాటు, అడ్రస్, సెల్ నంబర్ నమోదు చేయాలి. మై లోకేషన్ ఆప్షన్ కూడా ఉంటుంది. దానిపై క్లిక్ చేసి ఇంటి లోకేషన్ గూగుల్ మ్యాప్ ద్వారా అందులో ఎంట్రీ చేయాలి. ఇదంతా ఇంటిలో కూర్చొనే చేయవచ్చు. అత్యవసర సమయాల్లో, యాత్రలు, ఇతర ఊర్లకు వెళ్లినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పోలీసులు కాపలాగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు.

ఒక వేళ దొంగలు ఇంట్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసులు రంగంలోకి దిగి దొంగలను పట్టుకునే అవకాశం ఉందన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

కోయిలకుంట్ల ఎక్సైజ్ సీఐ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ:

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మద్యం దుకాణాలకు ఎవరికి భయ పడకుండా నిరభ్యంగా దరఖాస్తులు చేసుకోవాలని కోయిల కుంట్ల ఎక్సైజ్ సీఐ తాఖీబాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవెలకుంట్ల ఎక్సైజ్ పరిధిలో 11 షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కోవెలకుంట్ల 5, సంజామల 4, ఉయ్యాలవాడ, దొర్నిపాడులకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పై దుకాణాలకు 24 దరఖాస్తులు వచ్చాయన్నారు. 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈనెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో షాపులను యజమానులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉయ్యాలవాడ దుకాణానికి రూ. 55 లక్షలు నిర్ణయించామని, షాపులు దక్కించుకున్న వారు వెంటనే రూ. 9,16,700లు చెల్లించాలన్నారు. మిగిలిన మొత్తాన్ని దశలవారిగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

టూవిల్లర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ ఈ పండుగ సీజన్‌లో తమ కలల ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్‌ల కోసం వినూత్న మరియూ మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారమైన టూ విల్లర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ను ఆవిష్కరించింది. సోమవారం శ్రీరామ్‌ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ మిస్టర్ చక్రవర్తి మాట్లాడుతూ టూ విల్లర్ లోన్ ఎలిజిబిలిటి లోన్ వోచర్‌ను పరిచయం చేసినందుకు నేను సంతోషిస్తున్నానన్నారు. ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఏపీలో మా స్థానం పెంపొందించుటకు ఈ అవకాశం పనిచేస్తుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు 12 రాష్ట్రాల్లో ఉచిత డిజిటల్, ఆన్‌లైన్ ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు.

రైతు సంక్షేమమే టీడీపీ పార్టీ ధ్యేయం - ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

విశాలాంధ్ర, కల్లూరు : రైతు సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అనే ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని 28 వ వార్డు లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై పప్పు, శనగ, సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పాల్గొని రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడీ, ఏడీఏ శాలి రెడ్డి, జేడి వరలక్ష్మి,మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ అకేపోగు వెంకట స్వామి, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,రామి రెడ్డి, రాధ కృష్ణరెడ్డి, శివ, మురలి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బెళగల్‌లో శనగ విత్తనాల పంపిణీ

సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో

విశాలాంధ్ర, సి.బెళగల్... సి.బెళగల్ వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ సోమవారం రైతులకు 25 శాతం సబ్సిడీ ద్వారా రైతులకు శనగ విత్తనాల పంపిణీ చేశారు.రైతులు రబీ సీజన్‌కి సంబంధించి ఏమైనా కాలి భూమి ఉన్న రైతులు శనగ పంటను సాగు చేసుకోవచ్చు అని తెలిపారు. శనగ విత్తనం ఒక క్వింటం పూర్తి ధర రూ.9400 కాగా 25% సబ్సిడీ పోను 7050, రూపాయలకు, ఒక 20 కేజీల బ్యాగ్ ధర 1410/- ఉంటుందని తెలిపారు. ఈ శనగ విత్తనాలను ప్రజా ప్రతినిధుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. కావలసిన రైతులు తమ గ్రామంలోని ఆర్‌ఎస్కే ఇన్చార్జిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. చిన్న తిమ్మప్ప ధనుంజయ, గౌస్ రామకృష వ్యవసాయ సిబ్బంది ఆసిఫ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలల స్వీపర్ల జీతాలు చెల్లించాలి..

విశాలాంధ్ర-ఆదోని : మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు రెండు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట స్వీపర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. మున్సిపల్ పాఠశాలల్లో స్వీపర్లుగా పని చేస్తున్న 34 మంది కార్మికుల వేతనాలు అధికారులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వేతనాలపై అధికారులు ఇస్తున్న సమాధానం కార్మికులకు భయభ్రాం తులకు గురిచేసే విధంగా వున్నాయని, ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వకపోతే దసరా పండు గను, వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ కృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. అరకొర జీతాలను కూడా ఇవ్వకపోవడంపై మున్సిపల్ కషనర్‌తో ఏఐటీయుసీ నాయకులు వాగ్వాదానికి దిగారు. స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు కల్లుబావి రాజు, ఆయాలు పాల్గొన్నారు.

ఐదవ రోజు సంతాన లక్ష్మి అలంకరణతో వాసవి మాత

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం దేవి శరన్నవరాత్రులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వెలిసిన అమ్మవారు సంతాన లక్ష్మి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ యువజన అధ్యక్షుడు కర్నాటి అభిలాష్, కర్నాటి సుబ్బరాయుడు, పట్నం చంద్ర, కాల్వ కార్తీక్ కుమార్, సముద్రాల సందీప్ పాల్గొన్నారు.

శ్రీ ఉపాంగ లలిత దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం తోట ఉత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉద్యానవనంలో అమ్మవారు విహరించే విధంగా అమ్మవారి శాలను విశేష మొక్కలతో అలంకరించి తోట ఉత్సవాన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి అమ్మవారిని శ్రీ లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని స్వరా?భరణాలతో అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి మహా నైవేద్యాలను సమర్పించారు.తమిళనాడు అంబూరు వాస్తవ్యులు సౌందర్య రాజన్ అమ్మవారిని శ్రీ లలితాదేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, హోమము , కుంకుమార్చన, అష్టోత్తర పూజలను నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు తెలిపారు.

యుద్ధము ఆపి ప్రజలకు శాంతిని కలిగించండి..

పొట్టి శ్రీరాములు సెంటర్లో సిపిఎం ధర్నా

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ -పాలస్తీన యుద్ధం ఆపి ప్రజలకు శాంతి కలిగించాలని పొట్టి శ్రీరాములు సెంటర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగావెలుగోడు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా ఆవాస్ సెక్రెటరీ నూరుల్లా, వెలుగోడు సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్ మాట్లాడుతూ ఈ యుద్ధం వలన ఈ రెండు దేశాలలో ఎంతో ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు వెంకటయ్య,కిషోర్, ఎర్ర భాష, జి భాష, రామకృష్ణ ఖాదర్ బాషా తదితరులు పాల్గొనడం జరిగింది.

జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర ఆత్మకూర్ రూరల్ : శ్రీశైలం నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతువుంది. ప్రజల నుంచి విశేష స్పందనతో ఈ కార్యక్రమాన్ని జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనారిటీ మోర్చా, శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేటర్, మోమిన్ షబానా ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతూవుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని బైర్లూటి గ్రామంలో ముర్తుజా వలి సాహెబ్ దర్గా దగ్గర చెంచు గిరిజనులతో పాటు, ఆత్మకూరు పట్టణ మరియు మండలానికి సంబంధించిన ముస్లిం యువకులు సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

మినుములో యాజమాన్య పద్ధతులు పాటించండి.

మినుము పంటపై రైతుకు సూచనలు ఇస్తున్న ఏవో

విశాలాంధ్ర-వెలుగోడు: వెలుగోడు మండలంలోని గుంతకందాల, వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాలలో సాగు చేసిన మినుము పంటను ఏవో పవన్ కుమార్ సోమవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 1500 ఎకరాలు మినుము పంట ను రైతులు సాగు చేసారని ,మినుము పంటకు పల్లాకు తెగులు సోకిందని తెలిపారు. ఈ పల్లాకు తెగులు జెమిని వైరస్ వలన వచ్చే తెగులు. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు, కాయల మీద పసుపు పచ్చమచ్చలు ఏర్పడతాయి. తొలిదశలో ఈ వైరస్ తెగులు ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక, ఎండిపోతుంది. పైరులో 40-45 రోజుల తరువాత ఆశించినట్లయితే కాయలు పసుపుబారి వంకరలు తిరిగిపోతాయి. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందని ఏవో పవన్ తెలిపారు. పల్లాకు తెగులును తట్టుకునే రకాలను సాగుచేసుకోవాలి. ఎల్ బి జి 752,787, జి.బి.జి 1 మరియు టి.బి.జి 104 మినుము రకాలు మరియు ఎల్.జి.జి. 574 పెసర రకం కూడా పల్లాకు తెగులును తట్టుకుంటాయి. విత్తనశుద్ధి ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్.. 5 మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 70 డబ్ల్యు, ఎస్ 5 గ్రా. మరియు కార్బండిజమ్ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసినట్లయితే పైరును తొలి దశలో వైరస్ తెగులును వ్యాపింపచేయు రసం పీల్చే పురుగులు మరియు వేరుకుళ్ళు తెగులు బారినుండి కాపాడవచ్చు. పైరు చుట్టూ నాలుగు వరుసలు మొక్కజొన్న గానీ లేక జొన్న విత్తుకున్నట్లయితే వైరస్ తెగుళ్ళను వ్యాపింపచేయు తెల్లదోమ, తామర పురుగులు, మరియు పేనుబంక వంటి రసం పీల్చే పురుగులను ప్రక్క పొలాల నుండి వ్యాపించకుండా నివారించవచ్చు. పొలంలో తెగులు సోకిన మొక్కలను గమనించిన వెంటనే పీకి నాశనం చేసారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వేల్పనూరు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

దేశెట్టి శ్రీనివాసుకు మదర్ తెరిసా ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర, నందికొట్కూరు : విజయవాడలో బందర్ రోడ్ లోని కాకానిభవన్ లో జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలను హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా అధ్యక్షులు అయ్యప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు వైస్ ప్రెసిడెంట్ కైప ప్రణయ్ రెడ్డి , చిన్న కార్తీక్ మల్లిక తదితర ప్రతినిధులు సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణానికి చెందిన సోషల్ వర్కర్ డాక్టర్ దేశెట్టి శ్రీనివాస్‌కు మదర్ తెరిసా ఉత్తమ సేవా పురస్కారం గోల్డ్ మెడల్ సర్టిఫికెట్‌లతో ఘనంగా సత్కరించి సన్మానించారు. దీంతో నియోజవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు ను నందికొట్కూరు సర్కిల్ ప్రెసిడెంట్ గా నియమించారు. గతంలో ఆయన 40 కి పైగా జిల్లా, రాష్ట్ర, జాతీయ అవార్డులను అందుకున్నారు. చిత్రలేఖనంలో చిన్నారులకు శిక్షణ ఇచ్చి 320కి పైగా గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. చిత్రలేఖనం, సామాజిక సేవ కార్యక్రమాల్లో ఆర్ట్ అండ్ సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ తో పాటు మూడు నంది అవార్డులు అందుకున్నారు. డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు గత 20 సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని 20 సార్లు రక్తదానం చేశారు. అదేవిధంగా 2009 వరదల్లో, 2020 సంవత్సరం కరోనా సమయంలో ప్రజలకు తమ సేవ అందించారు.

ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : ఒక వ్యక్తి ఎక్కడి నుండైనా ఎన్ని మద్యం షాపుల కైనా రెండు లక్షలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరెంటెంట్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం7 గంటలకు కోవెలకుంట్ల పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్నిఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా నూతన మద్యం విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి వ్యక్తి ఇక్కడి నుండైనా ఆన్లైన్లో కానీ,ఆఫ్లైన్లో కానీ దర రాజకీయ ఒత్తిళ్లకు భయపడకుండా ప్రతి వ్యక్తి స్వేఛగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే నా ఫోన్ నెంబర్ 8008828467 ఫోన్ చేసి సమస్య తెలుపమన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు 11వ తేదీ కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా తీసుకుంటామన్నారు.అనంతరం లకిడి ద్వారా విజేతలకు ప్రొవిజనల్ లైసెన్స్ యువనట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీ.ఐ తాకే భాష, ఎస్సైలు ప్రవీణ్ కుమార్ నాయక్,సందీప్ యాదవ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ తగ్గింపు తగదు

-: నిత్యావసర ధరలకు అనుగుణంగా పెంచాల్సిందే

-: లియాఫీ డివిజనల్ అధ్యక్షులు తిరుపాల్ డిమాండ్

విశాలాంధ్ర, నంద్యాల నిత్యావసర ధరలకు అనుగుణంగా ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ పెరగా ల్సింది పోయి.. కార్పొరేషన్ తగ్గించడం అత్యంత హేయమైన చర్య అని లియాఫీ డివిజనల్ అధ్యక్షులు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయంలో లియాఫీ ఆధ్వర్యంలో ఏజెంటా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లియాఫీ సెక్రటరీ శ్రీరాములు, ట్రెజరర్ గోపాల్ రెడ్డి, జోనల్ లీడర్ మేకల శ్రీనివాసరెడ్డి, సీనియర్ ఏజెంట్లు మంచాల శ్రీనివాస రెడ్డి, రామాంజనేయులు, మామిడి శ్రీనివాసులు, ఉమామహేశ్వర రెడ్డి, ఖాదర్, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మార్కా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెంట్ కు అందుతున్న కమిషన్ శాతం నుండి మొదటి సంవత్సరం చాలావరకు తగ్గిం చడం తగదన్నారు. ప్రస్తుతమున్న ధరలకు అనుగుణంగా ఏజెంట్ కమిషన్ పెంచాల్సింది పోయి.. తగ్గింపుకు పూనుకోవడం సరి కాదన్నారు. సమ్మర్ సుడ్ మొత్తం రూ లక్ష నుండి రెండు లక్షలకు పెంచడం ద్వారా సామాన్య మధ్య తరగతి పాలసీదారులను దూరం చేసేందుకే అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ లాంటి వాటిని ప్రైవేట్ పరం చేసిన మాదిరిగానే ఎల్ఐసి ని కూడా ప్రైవేట్ పరం చేసేందుకు పాలక ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఆరోపించారు. ఒక పాలసీ దారుడి గరిష్ట వయసు 55 సంవత్సరాలు వరకు ఉండే దని.. దానిని 50 సంవత్సరాల కుదించడం ఎంతవరకు సమంజస మని వారు సూటిగా ప్రశ్నించారు. అలాగే పాలసీదారులకు బోనస్ పెంచకపోవడం వలన ఎల్ఐసి కార్పొరేషన్ కు నష్టం చేకూర్చి ప్రైవేటు సంస్థకు లాభం చేకూర్చడం ఉన్న ఆంతర్యం ఏంటో దీనిని బట్టి అర్థం అవుతుంది అన్నారు. డిమాండ్లతో కూడిన వినతిని బ్రాంచ్ మేనేజర్ అందజేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర బనగానపల్లె: క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను బిసి రాజారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలు ఆడే సమయంలో బేషజాలకు పోకుండా క్రీడా సూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇవాళ ఓటమి రేపటి గెలుపునకు నాంది అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించే వాళ్ళు లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ప్రపంచ పటంలో కనిపించని చిన్న దేశాల క్రీడాకారులు సైతం ఒలంపిక్స్ లో బంగారు పతకాలు సాధిస్తున్నారన్నారు. ఎంతో ఘన కీర్తి ఉన్న భారత దేశంలో క్రీడలు, క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుతం గ్రామీణ క్రీడలు సైతం పూర్తిగా కనుమరుగవ్వడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిర్బంధ విద్య తప్ప విద్యార్థులను క్రీడలను ప్రోత్సహించడం లేదన్నారు.